మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

మంగళవారం | 25 | జూలై | 2023 | పేజీలు : 13




మంత్రి పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు ( వార్త 2లో)

# తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్

## తెలంగాణ ఐటీకి బ్రాండ్ అంబాసిడర్

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## గిఫ్ట్ ఏ స్మయిల్ లో భాగంగా సుమారు 2 వేల గొడుగులు పంపిణీ



**మణుగూరు జూలై 24 (మనం న్యూస్)** : తండ్రికి తగ్గ తనయుడు, తెలంగాణ ఐటికి బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్ అని ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గులాబీ కలర్ సింబల్ తో ప్రత్యేకంగా చేపించిన సుమారు 2000 గొడుగులను కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలుపుతున్న యువ నాయకుడు కేటీఆర్ అన్నారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారని ఆయన అన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయటం తప్పా..

- పొంగులేటిపై ఎంఎల్ఏ సండ్ర తీవ్రస్థాయి వ్యాఖ్యలు
- ప్రజల ఆశీస్సులతో పనిచేశానే తప్ప ఎన్నడూ దొరలా వ్యవహరించలేదు
- దళితుల ఎదుగుదలను ఓర్వలేక విమర్శలు చేయడం తగదని హితవు
- ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేటీఆర్ చిత్రాలు

**సత్తుపల్లి , జూలై 24(మనం న్యూస్) :** రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశామె తప్ప ఎన్నడూ సత్తుపల్లి నియోజకవర్గం లో దొరల వ్యవహరించలేదని, దళితులపై దళితుల ఎదుగుదలపై పొంగులేటి కి చిన్న చూపు తగదని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర 13లో..

# ప్రజా వినతులు స్వీకరణ

## ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి) :** ప్రజావాణిలో సమస్యను పరిష్కరించాలని ప్రజలు అందచేసిన పిర్యాదులు పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిర్యాదుదారునికి సమస్య పరిష్కార స్వభావాన్ని ఫోన్ చేసి తెలియచేయాలని చెప్పారు . ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన వినతులలో దరఖాస్తులలో ప్రధానమైనవి.చుంచుపల్లి మండలం , రాంనగర్కు చెందిన రవి దివ్యాంగుల కోటాలో తనకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డు ఎండార్స్ చేశారు . పినపాక మండలం , సీతారాంపురం గ్రామానికి చెందిన లక్కి స్వరూప సీతారాంపురం రెవిన్యూ గ్రామ సర్వే నెం .670 / 18 విస్తీర్ణం 20 కుంట భూమి బిటిపిఎస్ నిర్మాణంలో కోల్పోయానని , తనకు బిటిపిఎస్ నందు ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్లోని భూ సేకరణ విభాగపు పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు . బూర్గంపాడు మండలం , అంబేద్కర్నగర్ గ్రామానికి చెందిన యం పద్మ తన భర్త అనారోగ్యంతో భాదపడుతుతన్నాడని , కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని , తన ఇద్దరు ఆడపిల్లల పోషణకు ఇబ్బంది పడుతున్నామని , భర్తకు వైద్యం చేయించలేక ఇబ్బందులు పడుతున్నానని తనకు ఏదేని ప్రభుత్వ శాఖలో ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధికల్పనాధికారికి ఎండార్స్ చేశారు . భద్రాచలం పట్టణం , కొర్రాజులగుట్టకు చెందిన తుత్తరపుడి వసంత తనకు చిల్ల కొట్టు , ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి దళితబంధు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిం ఎస్సి కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం , లచ్చాపురం గ్రామానికి చెందిన తోట సత్యనారాయణ ఎస్టీ నాయకపోడు తెగకు చెందిన తాను , ఎంఏ బిఈడి చేసిన తాను కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నానని , 2020-21లో కోళ్లఫారం నిర్మాణ పనులు చేపట్టానని , ఆర్థిక స్థోమత సరిపోకపోవడం వల్ల పనులు చివరి దశలో ఆగిపోయాయని , తన తల్లి పేరున ట్రైకార్ రుణానికి దరఖాస్తు చేసుకున్నానని , అట్టి దరఖాస్తు వివరణ ఇంతవరకు తెలియలేదని పేర్కొంటూ ట్రైకార్ రుణం మంజూరు 13లో..

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## గ్రీవెన్స్‌డే లో వినతలు స్వీకరించిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 24(మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ''గ్రీవెన్స్ డే'' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారులను నుండి దరఖాస్తును స్వీకరించి తదుపరి చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు బదలాయించారు. ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెంకు చెందిన కె.నాగేశ్వరరావు తనకు వచ్చే ఆసరా పింఛను ఆగిపోయినదని అట్టి పింఛన్ను పునరుద్ధరించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం గోపాలపురం గ్రామంకు చెందిన పుప్పాల పద్మ తన కోడలు పేరు రేషన్ కార్డులో నమోదు చేసి రేషన్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంకు చెందిన బుర్ర భద్రఖాళి తనకు తల్లంపాడు రెవెన్యూలో సర్వేనెం.172/అ3లో తనకు 0.23 కుంటల భూమి ధరణిలో పెండిరగ్లో వున్నట్లు చూపిస్తున్నందున అట్టి భూమిని తన పేరుమీద చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం రూరల్ తహాశీల్దారును ఆదేశించారు. కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన ఎస్కె.ఖాసీం గ్రామంలో మజీదుబూఎబూమన్వర్ కమిటీ అధ్యక్షునిగా తాను స్వంత ఖర్చులతో మజీదులో ఇంకుడుగుంట నిర్మించడం జరిగినదని అట్టి బిల్లును త్వరితగతిన ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించినారు. కారేపల్లి మండలం గాదెపాడు గ్రామంకు చెందిన షేక్ మహబూబ్ సాహెబ్ తనకు కోమట్లగూడెం రెవెన్యూలోని గాదెపాడు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వేనెం.170, 169 నెంబర్లో య.1బూ15 కుంటల వ్యవసాయ భూమి 13లో..

## మధిర ఎర్రుపాలెం మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిల నియామకం




**మధిర,జూలై24(మనం న్యూస్):** మధిర ఎర్రుపాలెం మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను నియమించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఎర్రుపాలెం మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు నరసింహారావు,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ఇన్చార్జిగా పారుపల్లి విజయ్ కుమార్ నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ మధిర ఎర్రుపాలెం మండలాల ఇన్చార్జులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిసి రోడ్లపై ఫుల్లువీల్స్ ట్రాక్టర్లను నడిపించొద్దు
### ఎంపీడీవో రవీంద్రారెడ్డి



**తల్లాడ జులై 24 ,(మనం న్యూస్):** మండలంలోని ట్రాక్టర్ యజమానులకు మరియు ట్రాక్టర్ డ్రైవర్ తెలియజేయునది ఏమనగా. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున పొలాలకు వెళు ్ళటకు ట్రాక్టర్ చ్ డ్రైవర్ ఫుల్ వీల్స్ తోటి గ్రామాల్లో సి సి రోడ్లపై తిరుగుచున్నారు. తద్వారా గ్రామాలలో అంతర్గత సి సి రోడ్లు మొత్తం దెబ్బ తింటున్నవి... కావునా ఎట్టి పరిస్థితుల్లోనూ ఫుల్ వీల్స్ తో రోడ్ల మీద తిరుగుటకు అవకాశం లేదు, అలా కాదని తిరిగిన యడల ఆ ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమాని పై కేస్ బుక్ చేసి చట్ట పరమైన చర్యలు గైకొనబడును భీమిరెడ్డి రవీంద్రా రెడ్డి తెలిపారు

## సోలార్ మోటార్ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్రయ్య



**సత్తుపల్లి టౌన్, జులై 24 ( మనం న్యూస్ )** :సోమవారం సింగరేణి సంస్థ ద్వారా కొత్తూరు గ్రామానికి మంజూరైన తొలి సోలార్ మోటార్ ను కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. పల్లె ప్రకృతి వనం, మెట్ట ఆంజనేయ స్వామి గుడి అవసరాల నిమిత్తం ఈ మోటర్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం , ప్రాజెక్ట్ ఆఫీసర్ చారి , ఎంపీపీ దొడ్డ హైమావతి , ఉప సర్పంచ్ పురుషోత్తం , జగ్గారెడ్డి , చల్లా రవీందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు , అనంపూడి సత్యనారాయణ, టెంట్ హౌస్ రవి ,మెట్ట ఆంజనేయస్వామి గుడి కమిటీ చైర్మన్ కాల్నేని కాంతారావు , మల్లూరు అంకం రాజు, లెక్చరర్ కేశవరెడ్డి , రమణ, గోగినేని వెంకటేశ్వరరావు, కాసిని శ్రీను, దుర్గమ్మ , ఎస్ఎంసి చైర్మన్ కౌసల్య , చెన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్



**కూసుమంచి ,జూలై 24 ( మనం న్యూస్ )** :కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ,ఐటి అండ్ మున్సిపల్ శాఖ అమాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య , ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు ఓబిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే పిఆర్ఓ జంగంగం రాములు, సర్పంచులు కాసాని సైదులు, రాయబారం స్వాతి –రమేష్, బానోత్ కిషన్ నాయక్ ఎంపీటీసీలు దోమల సంతోషం ,యంకులు ,మహిళా అధ్యక్షురాలు తిప్పని అలివేలమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు,సంద్ర బజార్, ఏఎంసీ డైరెక్టర్ పడిశాల గోపి ,యూత్ ప్రెసిడెంట్ తంగెళ్ల బుచ్చిబాబు,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్యా బాలకృష్ణ , వడ్యా కోటి జాదవ్ , శివాలయం డైరెక్టర్ నాలాగటి నాగయ్య, రామకృష్ణ యాదవ్, ఆత్మ డైరెక్టర్ అద్దంకి ఉపేంద్ర చారి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆళ్లగడప నాగభూషణం, కార్యకర్తలు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ 34 వా అధ్యక్షులుగా దారా సురేష్
### ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ సభ్యులు

**కల్లూరు టౌన్ జూలై 24(మనం న్యూస్):** కల్లూరు మండల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక స్థానిక పట్టణ పరిధిలో ఆదివారం హిమాలయా రెస్టారెంట్ దారా సురేష్ ను,సెక్రటరీ గా లంకా అప్పలనాయుడు, ట్రే సరర్ గా రాయల సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పాత కమిటీ గతంలో అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు తన పదవీకాలం లో సుమారు 250 చేయూత అందించిన కమిటీ చేసిన అధ్యక్షులు ఛలువాది నగేష్ ను ఘనంగాపూల మాలవేసి శాలువాతో సత్కరించినారు.అందులో భాగంగా కొత్త సభ్యులను చేర్చుకోవడం జరిగింది. పేదమహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు,రైతులకు వర్షానికి ధాన్యం తడవకుండా పట్టాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గులివిందల అప్పలనాయుడు,గంగుల



నారాయణ,రమేష్,అనుమోలు శ్రీనివాసరావు,చారుగుండ్ల అచ్యుత రావు,దారా శ్రీనివాసరావు,పసుమర్తి రాంబాబు, వైరా ,తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విఆర్ఏలు



**తిరుమలయపాలెం, జూలై 24 (మనం న్యూస్) :** తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ జీఓ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన భారత రాష్ట్ర సమితి తిరుమలాపాలెం మండల అధ్యక్షులు పాశపోయిన వీరన్న ఈ కార్యక్రమాన్ని జయంతం చేశారు తిరుమలాయపాలెం మండలం మెంటం శ్రీను మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు కాసిం మండల ట్రెజరీ కిరణ్ మహిళా అధ్యక్షురాలు జోష్ణ రెడ్డి మరియు సుదర్శన్ నాగేష్ చింతకాయల శీను దీపక్ నరసయ్య మాధవరావు ఆనంద్ కృష్ణ రవి ప్రభాస్ ని రమణ జోష్ణ సైదులు రాధిక ప్రతి ప్రతి గ్రామం నుంచి వచ్చిన వీఆర్ఏలు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## జోరు వానలో పర్యటించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి , జూలై 24 (మనం న్యూస్) :** మండలం ముజ్జుగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న షేక్.సులేమాన్ కుటుంబాన్ని పరామర్శించారు,అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ స్వామి పరామర్శించారు.జోరున వర్షం కురుస్తున్నప్పటికీ దానిని లెక్కచేయకుండా తడుస్తూనే చిరునవ్వు తో కార్యకర్తలును పలకరిస్తూ ముందుకు సాగారు.కాంగ్రెస్ కార్యకర్తలకు ఏసమస్య ఉన్న తన దృష్టి కి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడు లాగా పని చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి తోడ్పాటును అందించాలని రాయల కోరారు.

## విస్తృతంగా పర్యటించిన రాయల



**జూలై 24 ( మనం న్యూస్ ) :** నేలకొండపల్లి మండలం లో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సోమవారం పర్యటించారు. పాత కొత్తూరు లో కర్నాటి బాను ప్రసాద్ సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను పరిశీలించి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మల్చింగ్ విధాన ద్వారా సాగు చేసే పంటల తో పాటు నూతన పద్దతిలో చేస్తున్న సాగు వివరాలను భాను ప్రసాదు కు నాగేశ్వరరావు వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయం లో వస్తున్న మార్పులపై ఇద్దరు చర్చించారు.



## పారిశుధ్య పరిశుభ్రతకు పాటుపడుతున్న వీడీసీ చైర్మన్, సెక్రెటరీ

**తల్లాడ, జూలై 24 (మనం న్యూస్):** వర్షాకాలం సీజన్ లో గ్రామప్రజలు వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, గ్రామ కార్యదర్శి పి. వేణు గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. గత కొన్ని రోజులుగా తమకు వేతనాలు పెంచాలని పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ప్రైవేటు వర్కర్లతో గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తున్నారు. ఈ సందర్భంగా జోరువానలో సైతం వీడిసి చైర్మన్ మల్లికార్జున్ రావు, సెక్రెటరీ వేణు ట్రాక్టర్ నడుపుతూ చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లపాడులో సిఎస్సి వైద్య శిబిరం

**బోనకల్, జూలై 24(మనం న్యూస్) :** ఆళ్లపాడు గ్రామంలోని గ్రామపంచాయతీ ఆఫీసు నందు సిఎస్సి వారి హెల్త్ క్యాంపు ని సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రారంభించి, శిబిరాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ సాయి కిరణ్ (ఎండీ) రోగులకు పరీక్షలు నిర్వహిస్తూ, దాదాపు 50 రకాల రోగాలకి సంబంధించిన వైద్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు డాక్టర్ సాయికిరణ్ మరియు వారి బృందం చేస్తున్న వైద్య సేవల గురించి అభినందించారు. అలాగే వైద్య శిబిరానికి కావాల్సిన సౌకర్యాలను సర్పంచ్ ఏర్పాటు చేశారు.

# ఆసుపత్రి సమస్యలపై కదిలిన ఎర్రదండు

## ఆసుపత్రి ఎదుట ఆందోళన
## వైద్యులను నియమించాలని డిమాండ్



**నేలకొండపల్లి, జూలై 24(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. తొలుత స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఆసుపత్రి కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పీహెచ్సీగా ఉన్న ఆసుపత్రిని సిహెచ్సిగా అప్గ్రేడ్ చేసి ఏళ్లు గడుస్తున్న నేటికీ సామర్థ్యానికి సరిపడా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించకపోవడంతో పరిసర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా 39 గ్రామాలు, 32 గ్రామపంచాయతీలు, 69 వేల జనాభా కలిగి నిత్యం వందల సంఖ్యలో వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో క్యూ కడుతున్న సరైన వైద్యం అందక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి ఆరోగ్య సమస్యకు ప్రాథమిక చికిత్సలకు మాత్రమే పరిమితమవుతూ ఖమ్మం ప్రధానాస్పత్రికి పంపించడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో అనేకమార్లు ఈ సమస్యలపై సంబంధిత వైద్యాధికారులకు, పాలకవర్గానికి విన్నవించిన నేటి వరకు పట్టించుకోకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు, నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలి వందలాది మంది రోగులు స్థానిక ఆసుపత్రిలో వైద్యులు లేక సరైన వైద్యం అందక ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం కోల్పోయి కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిహెచ్సి ఆసుపత్రిని సిహెచ్సిగా అప్గ్రేడ్ చేసినందున ఉన్న పీహెచ్సీని రద్దు చేసే ఆలోచనలు విరమించుకోవాలన్నారు. మండల కేంద్రానికి సుదూర ప్రాంతంలో ఉన్న మండలంలోని అప్పలనరసింహపురం, బుద్ధారం, రాయగూడెం, మంగాపురంతండా, కొంగర, కట్టుకాచారం, అజయ్ తండా, భైరవునిపల్లి, రాజారాంపేట తదితర గ్రామాలకు మధ్యస్థంగా, సౌకర్యంగా ఉన్న చెరువుమాదారం గ్రామానికి తరలించాలని కోరారు. ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో స్కావెంజర్ల నియామకంలో సంబంధిత కాంట్రాక్టర్ డబ్బులను డిమాండ్ చేయడం దారుణమన్నారు. ఎటువంటి డిపాజిట్లు లేకుండా నేరుగా స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం కొద్ది మంది దాతల నుండి 60 వేల రూపాయల ఖర్చుతో స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసిన అందుకు అవసరమైన టెక్నీషియన్ ను ప్రభుత్వం నియమించకపోవడంతో మిషన్ నిరుపయోగంగా పడి ఉందన్నారు. సామర్థ్యానికి తగిన వైద్యులు లేక ఉన్న ఒక్క వైద్యుడితో సరైన వైద్యం అందక ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజలు నమ్మకం కోల్పోతున్నారన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్లో ప్రజలు ప్రమాదకరమైన తేళ్లు, పాముకాటుకు గురి కావడంతోపాటు మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అంతకు పోవడంపై ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, సామర్థ్యానికి తగిన వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, కె.వి చారి, కూచిపూడి శ్రీదేవి, శ్రీనివాసరావు, తెల్లమేకల శేషుబాబు, కొల్లూరి సుధారాణి, మంకెనపల్లి నరసింహారావు, రావెళ్ల అజయ్, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమస్యలపై సిపిఎం ఆందోళన

## సూపరింటెండెంట్ కు సమస్యలపై వినతి



**నేలకొండపల్లి, జూలై 24(మనం న్యూస్) :** జిపి కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో రిలే నిరవధిక సమ్మె చేస్తున్న జిపి కార్మికుల సమ్మె శిబిరాన్ని 27 రోజులుగా దీక్షలు చేస్తున్న పాఠశాల స్వీపర్ల శిబిరాన్ని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే మురుగునీరు, చెత్తాచెదారం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలలో గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం వెట్టిచాకిరి చేస్తున్న వారి బతుకులకు భద్రత కల్పించకపోవడం దారుణమన్నారు. సమాజంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అనేక ఏళ్లుగా అరకొర వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న పెరిగిన ధరలకు అనుగుణంగా వారి జీవితాలను మెరుగుపరిచేందుకు వేతనాలు పెంచకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చాలీచాలని వేతనాలతో పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, కుటుంబపోషణతో తమ బ్రతుకులు భారంగా మారాయని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న కనికరించకపోవడం జిపి కార్మికుల పట్ల ప్రభుత్వ వివక్షతకు అద్దం పడుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం మానవతా దృక్పథంతో నైనా ఆలోచించి జిపి కార్మికులు, పాఠశాల స్వీపర్ల సమస్యలపై స్పందించాలని, తక్షణమే వారిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం భారీ ప్రదర్శనగా బయలుదేరి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సూపరిటెండెంట్ బండి భాస్కరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఏటుకూరి రామారావు రచ్చ నరసింహారావు దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, కె.వి చారి, కూచిపూడి శ్రీదేవి, శ్రీనివాసరావు, తెల్లమేకల శేషుబాబు, కొల్లూరి సుధారాణి, మంకెనపల్లి నరసింహారావు, బొడ్డు ఆంజనేయులు, రావెళ్ల అజయ్ కుమార్, సామల మల్లికార్జునరావు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# పాలేరులో బిఆర్ఎస్ పొత్తుతో సిపిఎం పోటీ

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్




**తిరుమలాయపాలెం, జూలై 24 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్ తో కమ్యూనిస్టు లుపొత్తు ఖాయమైనట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ తెలిపారు. పాలేరు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ పొత్తుతో సిపిఎం పార్టీ పోటీ చేయబోతుందని తెలిపారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ బీఆర్ఎస్ తో కలిసి పని చేస్తున్నామని పాలేరులో టిఆర్ఎస్ మద్దతు సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికులుగా పనిచేసి ఇంటింటికి ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమ్ము శీను సీనియర్ నాయకులు రావుల వెంకట్రామిరెడ్డి మండల కార్యవర్గ సభ్యులు వెంకట్రావు మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ ఉపేందర్ రెడ్డి సైదులు ఇప్పల పుష్పవతి మద్దినేని శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగటి సురేష్ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల పాపారావు ఎడ్ల ముత్తయ్య దొండేటి నిర్మలరావు రమణ బోయిన రవి వివిధ గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తిరుమలాయపాలెం, జూలై 24 (మనం న్యూస్):** తిరుమలయపాలెం మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఎంపీపీ బోడ మంగీలాల్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ రాష్ట్రంలో ప్రపంచస్థాయి పేరుగాంచిన పరిశ్రమలు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు కృషిచేసిన ఘనత కేటీఆర్ దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఎంపీపీ బోడం మంగీలాల్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆర్మీ రవి సర్పంచులు బోడ మంచి నాయక్ కృష్ణారావు గంట కృష్ణ కొప్పుల శ్రీను పోలే పొంగు వెంకటేశ్వర్లు, షేక్ షకీల్ పాషా వశ పొంగు మల్లయ్య మూడు వీరన్న మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుల బనోత్ మోహన్ తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కేటీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ అభివృద్ధి సిడి ఆవిష్కరణ

**తిరుమలాయపాలెం, జూలై 24 (మనం న్యూస్) :** కెసిఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను తెలంగాణ భవన్ నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గత తొమ్మిది సంవత్సరాల తెలంగాణ ఆత్మ గౌరవ పరిపాలనలో సాధించిన అనేక మైలురాళ్లను పాటల రూపంలో తయారు చేసిన సిడిని కేటీఆర్ చేతుల ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అమీర్, జిల్లా అధ్యక్షులు షేక్ షకీల్ పాష, షేక్ సలీమ్ సాబ్ ,షేక్ చందు పాషా, ఉపేంధర్ రెడ్డి హుస్సేన్, షేక్ తదితరులు పాల్గొన్నారు.



# రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన ఎంపీపీ



**ఏన్కూరు, జూలై 24(మనం న్యూస్):** మండల పరిధిలోని నూకలంపాడు గ్రామంలో రెండవ విడత గొర్రెలు పంపిణీ పథకంలో భాగంగా సోమవారం ఎంపీపీ ఆరేం వరలక్ష్మి లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజం శేషగిరిరావు, మండల పశువైద్యాధికారి జి.సుబ్బారావు, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పాఠాలను బోధించిన ఐపీఎస్ అవినాష్ కుమార్

**మధిర,జూలై24(మనం న్యూస్):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ మధిర ను ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ సందర్శించారు. బీద విద్యార్థులకు సిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సమకూర్చిన నూతన వస్త్రాలను అందించారు. బీదరికం చదువుకు అడ్డం కాకూడదంటూ కష్టపడి చదివి మంచి భవిష్యత్తులు సాధించాలన్నారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. ఏ విధంగా చదివితే ప్రయోజనాలు ఉంటాయో వివరించారు. పాఠం చెప్పేటప్పుడు శ్రద్ధగా వింటూ ఎప్పటి సందేహాలను అప్పుడే తీర్చుకోవాలని సూచించారు. పాఠశాల ముగిసిన తర్వాత బృందాలుగా ఏర్పడి చదువుకోవాలన్నారు. చదువును మించిన సంపద మరొకటి లేదన్నారు. పాఠశాల పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తపరిచారు. పాఠశాల నిర్వహణ, చేపడుతున్న విద్యా కార్యక్రమాలను గురించి పాఠశాల హెచ్ ఎం డాక్టర్ ప్రభు దయల్ వివరించారు.



## వామపక్షాల ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**మధిర,జూలై24(మనం న్యూస్):** యావత్ దేశం దిగ్భ్రాంతి చెందేలా మణిపూర్ లో కుకీ మహిళల లను నగ్నంగా ఊరేగించి ,వారిని సాముహికంగా అత్యాచారం చేసి, అనేక ఇళ్లల్లో లూటీకి పాల్పడిన అమానవీయ సంఘటనలను, నిరసిస్తూ, మృగాలను వెంటనే శిక్షించాలని,మధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా వామపక్షాలు నిరసన తెలుపుతూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఏన్కూరు, జూలై 24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి మొదటి కారణం కేటీఆర్ అని, అనేక పరిశ్రమలతో హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టించి, అనేక మంది యువతకు ఉద్యోగ సదుపాయం అందించిన ఘనత కేటీఆర్ కు మాత్రమే దక్కుతుందని, మానవత్వంతో నిరుపేదలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మంత్రి కేటీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు, గార్లఒడ్డు ఆలయ కమిటీ చైర్మన్ భూక్య చందులాల్, చందమామ నరసింహారావు, ఈవూరి సైదులు, భూక్య బాలాజీ, పటాన్ మజీద్ ఖాన్, షేక్ బాజీ, వీరభద్రం, ధర్మా, రామా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎస్ఐను కలిసిన జనసేన నాయకులు

**బోనకల్, జూలై 24(మనం న్యూస్) :** బోనకల్ ఎస్ఐ సాయి కుమార్‌ను జనసేన నియోజక వర్గ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దొంతు బోయి వెంకటరమణ, ఎస్కే అఫ్జల్ , గోనుగుంట్ల నవీన్ పాల్గొన్నారు.




# ఘనంగా బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

**--జూలూరుపాడు టు వైరా వరకు జనసంద్రంగా మారిన రహదారి**
**--వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన జనం**

**వైరా, జులై 24(మనం న్యూస్ ):** వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు.మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం నుండి ఏనుకూరు, జన్నారం కొణిజర్ల మండలం పల్లిపాడు మీదగా వైరా వరకు భారీ బైక్ ర్యాలీతో సుమారు 8000 మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్డు వద్ద హాజరైన భారీ జనసోముహం మధ్య బాణోత్ మదన్ లాల్ హ్యాపీ బర్డే కేకేఆర్ కేటీఆర్ అంటూ కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం జరిగిన సభలో బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముందుకు పోతున్నారని, దేశానికే ఆదర్శంగా మోడల్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకెళ్లిన ఘనత కేటీఆర్ ది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో సంక్షేమం పథకాలలో అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని, దేశంలోని పలు రాష్ట్రాలు సైతం తెలంగాణ రాష్ట్రంలో అమలైతున్న సంక్షేమ పథకాల వైపు చూస్తుయని , ముచ్చటగా మూడోసారి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రతి ఒక్కరూ మల్లి ఈ రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే పాలించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ





కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు, పలువురు భీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల**

**మధిర,జూలై24(మనం న్యూస్):** రాష్ట్ర పురపాలక మరియు ఐటీ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మరియు యువజన విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో మధిర బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు అబ్బూరి రామన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు కేటీఆర్ కు తెలియజేశారు. అనంతరం మధిర పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, యువజన విభాగ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# బిఆర్ఎస్ పార్టీపై టిడిపి నాయకుల ప్రశ్నల వర్షం

**వైరా, జూలై 24(మనం న్యూస్):** రైతు ప్రభుత్వంగా చెప్పుకునే అధికార బిఆర్ఎస్ పార్టీ పై వైరా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని, రైతుబంధు కింద ఐదు ఎకరాల రైతు చేసుకున్న పాపం ఏంటని ,వైరా ప్రాజెక్టులో నీరు ఉన్న నారుమళ్లకు నీరు ఇచ్చే విషయంపై ఆలోచించకుండా ర్యాలీలకు ,బర్డేలకు ప్రాముఖ్యత ఇస్తున్న ముందు చూపులేని అధికార పార్టీ నాయకులారా,ప్రజా ప్రతినిధులారా, అధికారులారా రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ వేదికగా ఆ పార్టీ మండల నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ రైతులను రెచ్చగొట్టి మభ్యపెట్టి రైతాంగాన్ని నిలువునా మోసపొచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే వారి స్వప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇచ్చి, వాగ్దానాలను తుంగలో తొక్కి రాజకీయాల పైన దృష్టి పెట్టి రాష్ట్రంలో మరే పార్టీ ఉండకూడదని రీతిలో అందరిని నయానో భయానో లొంగదీసుకుని నాకు తిరుగులేదని, దేశమంతా విస్తరించాలని కలలు కనే నాయకులారా ఒక్కసారి కళ్ళు తెరిచి చూడండని,రాబోయే ఎన్నికల్లో మీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మీరు తీసుకున్న గోతిలో మీరే పడబోతున్నారని ఇకనైనా మేలుకొని ప్రజలకు న్యాయం చేయాలని,రైతులకు రుణమాఫీ అందజేసి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి వైరా ప్రాజెక్టు కింద నారుమళ్ళకు ఇకనైనా నీరు విడుదల చేయాలని,బీసీలకు లక్షసాయం అందజేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన,పెన్షన్ ఏర్పాటు చేయాలని,రాబోయే ఎన్నికల్లో మీరు గెలవాలనుకుంటే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్ రావు, రాష్ట్ర రైతు సంఘ సభ్యులు మోత్కూరు వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కిలారు సురేందర్,పాసంగులపాటి శ్యాంసుందర్, బోడెపుడి మురళి,రమేష్,బొల్లేపల్లి శ్రీనివాసరావు,చావా కాంతారావు,తూనాటి సత్యం,మద్దిన్ని రామారావు, సూర్యదేవర వెంకటేశ్వరావు,పర్సా రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తల్లాడ జూలై 24, (మనం న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన₹ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో వివిధ గ్రామాలా సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు అనంతరం వారు మాట్లాడుతూ యువనేత కేటీఆర్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు తన సేవలను మరింతగా అందించాలని ఆయన నేతృత్వంలో పనిచేయడానికి మేమెప్పుడు సంసిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,అంబేద్కర్ నగర్ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండ్ల



వెంకటేశ్వర్లు,తెలగవరం, పినపాక,మంగాపురం గ్రామాల వీడిసి చైర్మన్లు ముప్వ మురళీధర్ రావు, వజ్రాల రామిరెడ్డి,వరపర్ల ఉదయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,ఆపార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్, ఉపాధ్యక్షులు సంఘసాని శ్రీను,మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్,బీసీ సెల్ మండల నాయకులు కోడూరి వీర కృష్ణ,వార్డ్ మెంబర్ తేళ్ళూరి రఘు,తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు,దగ్గుల రాజశేఖర్ రెడ్డి,మేడి ఇస్రాయేలు,వెంకటేశ్వర్లు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ ఆర్టీసీ హెయిర్ బస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సత్తుపల్లి, జూలై 24(మనం న్యూస్):** స్థానిక సత్తుపల్లి ఆర్టీసీ లో పనిచేస్తున్న ఆర్టీసీ హైయర్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డ్రైవర్లు సత్తుపల్లి నుండి ఖమ్మం వరకు 10 స్టాపులు ఉంటే సుమారు 30 రిక్వెస్ట్ బస్టాప్ లు ఉండటం వల్ల డ్రైవర్లు సకాలం లో రావటం లేదని ఆర్టీసీ సీఐ డ్రైవర్ల పట్ల అసభ్యకరంగా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, దీంతో వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. డ్రైవర్లు నిర్ణీత సమయాన్ని అయినా పెంచాలి లేదా రిక్వెస్ట్ స్టాపుల్ని తగ్గించాలని కోరారు. అనంతరం ప్రైవేటు బస్సు యాజమాన్యాలు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్టీసీ డీఎం కి సమర్పించారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న



సమస్యలు ఆర్టీసీ సిఐ వైఖరి మార్చుకొని ఎడల సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వినయ్ కార్యదర్శి సిహెచ్ రవి, సహాయ కార్యదర్శి తిరుపతిరావు, వినోద్, మురళి నరేష్ ,పుల్లారావు, నాగరాజు, రహీం భాష, శ్రీను, వెంకటేశ్వరావు, రమేషు, రాంబాబు, కృష్ణా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు...

**అన్నపురెడ్డిపల్లి, జూలై 24 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో అశ్వారావుపేట శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాంబాబు, రమేష్,జమలయ్య, శ్రీను, రంగారావు, నరసింహారావు,నాగుల్ మీరా, పాల్గొన్నారు.

# ప్రైవేటు ఎలక్ట్రిషన్లకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి

### ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ల జిల్లా అధ్యక్షుడు ధర్నాసి బాలరాజు
### జిల్లా కమిటీని అభినందించిన ఎంఎల్ఏ సండ్ర

**కల్లూరు జూలై 24( మనం న్యూస్):** ప్రమాదకరమైన జీవన పోరాటాన్ని కొనసాగిస్తూ, కుటుంబ పోషణే భారమైన ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు వృత్తిలో ఉండగానే ప్రమాదవశత్తు అర్ధాంతరంగా మరణిస్తున్నారని, వారి జీవితాలకు భరోసాగా ప్రభుత్వం గుర్తించి కార్మిక శాఖ ద్వారా వచ్చే జీవిత బీమా 10 లక్షలు ఇవ్వాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు అన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తూ వారి సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తూన్న సంఘ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య కన్న కలలు సార్ధకత చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని బాలరాజు తెలిపారు. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జిల్లా కమిటీని అభినందిస్తూ శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వ సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, కార్యదర్శి ఎస్.కె అసీం షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లకు ప్రమాదవశత్తు జరిగిన మరణాలకు 10 లక్షల జీవిత బీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లకు జిల్లా కార్యాలయానికి కావలసిన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని కోరారు. జిల్లా కమిటీకి లీగల్ అడ్వైజర్ గా ఎస్ కే పాషా, మీడియా జిల్లా ఇన్చార్జ్ దాసరి డేవిడ్ రాజు ను జిల్లా కమిటీలో తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రైతు బందు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు జిల్లా కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, కోశాధికారి ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, కల్లూరు మండల అధ్యక్షుడు జూపూడి జయరాజు, ధర్నాసి కరుణాకరరావు, వలసాల సూరి, ఇల్లురి రవి, రామడగు హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

### డ్రైనేజ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా
### మెగా జాబ్ మేళాని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, జూలై 24(మనం న్యూస్) :** ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు అనంతరం బీసీ గురుకుల బాయ్స్ పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్ లు, చాక్లెట్ లు పంపిణీ చేశారు. అనంతరం అశ్వారావుపేటలోనీ వేముల నాగేశ్వరరావు బజార్(భారత్ గ్యాస్ ఎగన్సీ వీధి)లో 10లక్షల. రూతో డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంబించారు. అనంతరం అశ్వారావు పేటలో వి కే డి వి ఎస్ రాజు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపీపీ,జెడ్పీటీసీ, దమ్మపేట జెడ్పీటీసీ, అన్నపురెడ్డిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మండల నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు పాల్గొన్నారు.





## జేవియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకర్స్ ను కలిసిన కొండూరు

**సత్తుపల్లి టౌన్, జూలై 24(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణలో జేవియర్ కళాశాల మైదానంలో సోమవారం ఉదయం మార్నింగ్ వాకర్స్ ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కోరారు. అనంతరం సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన గాదిరెడ్డి రాంబాబు రెడ్డి, మొక్కల సురేష్ రెడ్డి, బండి లింగారెడ్డి, మేక వెంకట్ రెడ్డి, తోపాటు సిద్ధారం గ్రామానికి చెందిన గొళ్ళమూడి కున్నయ్య , చిట్టెమ్మ దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మలిరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మౌలాలి, మందపాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఉడతనేని అప్పారావు, కొత్తూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఉత్తమ కానిస్టేబుల్ ని సన్మానించిన గ్రామస్తులు

**దమ్మపేట, జూలై 24(మనం న్యూస్) :** మండలంలోని బాలరాజు గూడెం గ్రామంలో గ్రామస్తులు ఉద్యోగులు, యూత్ కమిటీ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన కొమరం వెంకటేశ్వర్లుకు ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ అవార్డు రావడంతో సన్మానించారు. ఐఐటీలో ఆల్ ఇండియా క్యాటగిరి 57వ ర్యాంకు సాధించిన బుర్రి వినోద్ కుమార్ సుజాత దంపతుల కుమార్తె గ్రహనచెర్రీని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ గా ఎంపికైన కొమరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏ వృత్తిలోనైనా రాణించవచ్చని ఆయన తెలియజేశారు అలాగే ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొమరం కృష్ణ, నాగబాబు, శ్రీనివాసరావు, కోరం రమేష్ బాబు, పాయం పవన్, సర్పంచి కురసం శ్రీను సర్పంచ్ సున్నం సారప్ప కురసం రమాదేవి నాగేంద్రమ్మ శేషు యూత్ లీడర్ కల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకులకు నివాళులు అర్పించిన మాజీమంత్రి సంభాని

**సత్తుపల్లి టౌన్ జూలై 24(మనం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో ఇటీవల మరణించిన గోళ్ళమూడి కునయ్య, గోళ్ళమూడి చిట్టెమ్మ చిత్రపటానికి వారి స్వగృహం నందు మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ పూలవమాల వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వర్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, గొల్లమండల పేరయ్య, గోళ్ళమూడి శ్రీను, గోళ్ళమూడి కృష్ణయ్య, తాళ్ళ అర్జున్, పరిగడుపు లక్ష్మణ్, గద్దల కృష్ణయ్య,పాల్గొన్నారు.

### మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో

# కెటిఆర్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మనంప్రతినిధి) :** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పూరపాలక మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు కాపు సీతాలక్ష్మి టీబీజీకేఎస్11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద కేక్ కట్ చేసి మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీబిజికెఎస్ 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, ఎండి ఖాజా భక్ష్, రమణ, దొమ్మేటి నాగేశ్వరరావు, పితాని సత్యనారాయణ, మజీద్, సూరి, షరీఫ్ , బాబు జాని గారు కరెంట్ పాషా, రఘు, చంద్రమౌళి, జహీర్, పురుషోత్తం మహిళలు శిరీష, అజీమ, రాధిక, సరిత, నిర్మల, చైతన్య, రాణి, ఇందిరా, ఉషారాణి తదితర మహిళలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**మున్సిపల్ కార్యాలయంలో.....**

కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖా మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పురపాలక కార్యాలయములో వార్డు సభ్యులు మరియు మున్సిపల్ పారిశుద్య కార్మికుల సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కేక్ కట్ చేసి కార్యాలయములో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, కెటిఆర్ మంత్రిగా భాద్యతలు స్వీకరించి మున్సిపల్ శాఖాకు వన్నె తెచ్చే విధంగా పలు సంస్కరణలు చేపట్టడం జరిగిందని, మున్సిపల్ శాఖలో పని చెస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం కొరకు ప్రాధాన్యం ఇచ్చి మూడు పర్యాయాలు వెతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇటీవల కాలంలో మరొక్కసారి పారిశుధ్య కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల వెతనం పెంచడం హర్షణియమని, పారిశుధ్య కార్మికులు వారి సేవలను కొనియాడారు. సిఎం కెసిఆర్ అడుగు జాడలలో నడుచుకుంటూ కెటిఆర్ తండ్రికి తగిన తనయుడుగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొన్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజరు గారు మరియు కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# దళితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మనంప్రతినిధి):** దళితులకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గం పాత కొత్తగూడెంలో పోట్ల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హయాంలో 35 సంవత్సరాల క్రితం దళితులకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించడం జరిగిందని, నేడు అవి శిథిలావస్థకు చేరుకున్నాయని, పోయిన సంవత్సరం ఇదే వర్షాకాలంలో అనేక ఇళ్ళు కూలిపోయి అనేక రకాలుగా నష్టపోయినటువంటి దళితులకి స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్నా నేటికీ వారికి ఎలాంటి ఇండ్లు ఇవ్వకపోగా, రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి నిర్మాణానికి మూడు లక్షల ఇస్తున్నానని హామీ ఇచ్చింది తప్ప, ఈ నియోజకవర్గంలో ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పటికైనా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారికి దళిత బంధు తో పాటుగా డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని కాంగ్రెస్ పక్షాన పోట్ల డిమాండ్ చేసారు .అక్కడున్నటువంటి ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని లేని పక్షంలో తెలంగాణ శాసనసభాపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సమస్యని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ జె బి శౌరి, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు మహమ్మద్ గౌస్, మేకల ప్రకాష్ రావు, గాండ్ల సురేష్, మందా హనుమంతు, కుసపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



### ఇల్లందులో నూతన గృహాలు నిర్మించుకునే

# వారు దళారులను నమ్మొద్దు

### టియస్ బి పాస్ లోనే దరఖాస్తు చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

**ఇల్లందు, జూలై 24 (మనం న్యూస్):** అవినీతి రహిత పాలన ప్రజలకు అందించడమే తమ పాలకవర్గ ప్రధాన లక్ష్యమని, ఇల్లందు మున్సిపల్ పరిధిలో నూతన గృహం నిర్మించుకునేవారు టిఎస్ బి పాస్ లోనే అప్లై చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోకండి అని తెలియజేశారు. పర్మిషన్ తీసుకున్నాకే ఇల్లు నిర్మించుకోవాలని లేని యెడల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇల్లందు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్మిషన్ తీసుకొని ఇల్లు నిర్మించుకునే వారికి ఆర్థరైజ్ కన్స్ట్రక్షన్ కింద టాక్స్ కూడా తక్కువ పడుతుందని తెలిపారు. ఇదే తరుణంలో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు, ఈగలు, కంటికి కనపడని బ్యాక్టీరియా వైరస్ల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంటుందని, మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎవరు కూడా బయట వేయొద్దని చెత్త వాహనాల్లోనే చేతను వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి ఈ నవీన్ కుమార్, టి పి ఓ అవినాష్ , టి పి ఎస్ సతీష్ , ఏ ఈ కుమార స్వామి, ఏ ఈ శంకర్ పాల్గొన్నారు.



## మణిపూర్ ఘటనకు లాయర్ల నిరసన

### – విధులకు గైర్హాజరు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి) :** మణిపూర్ లో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించటం, అందులో ఒకరిని సామూహిక మానభంగం చేసి చంపిన సంఘటనను నిరసిస్తూ కొత్తగూడెం జిల్లా కోర్ట్ న్యాయవాదులు, సోమవారం నాడు విధులకు గైర్హాజరయ్యారు. సోమవారం ఉదయం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పై సంఘటనలను ఖండిస్తూ తీర్మానించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహు, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్, మహిళా ప్రతినిధి ఎ.మనోరమ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జి.కె.అన్నపూర్ణ, వి.రాజేశ్వర్రావు, జి.వి.హరిప్రసాద్ పాల్గొన్నారు. జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, ఎం.ఎ. రజాక్, జె.శివరాంప్రసాద్, ఎస్.రమణారెడ్డి, కె.పుల్లయ్య, అనుబ్రోలు రాంప్రసాద్, తోట మల్లెశ్వర్రావు, ఎస్. భానుప్రియ, కె.నాగేశ్వర్రావు, సింగు ఉపేందర్, మారపాక రమేష్, నల్లమల ప్రతిభ, పి.పి.విఠల్ తదితరులు ప్రసంగించారు.మణిపూర్ ఘటనలను ఖండిస్తూ అనేక మంది వక్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, మహిళా జాతీయ మహిళా కమిషన్ ఉదాసీనతను దుయ్య బట్టారు. ఈ పరిస్థితుల్లో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటే తప్ప సంఘటనల పై ప్రభుత్వాలు స్పందించ లేదని, సకాలంలో న్యాయ వ్యవస్థ జోక్యాన్ని వక్తలు కొనియాడారు.



## న్యాయవాదుల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా, సోమవారం బిఆర్ఎస్ న్యాయవాదుల సంఘం ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, కేటీఆర్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాలలో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ బాధ్యులు పాల్గొన్నారు.



## సింగరేణి జైత్రయాత్ర

### – వరుసగా రెండు మ్యాచ్ లో విజయంతో సెమిఫైనల్కు..

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి) :** హైదరాబాద్ లో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నమెంట్ లో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. హైదరాబాద్ లోని మొత్తం 8 ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ఈ టోర్నీలో గ్రూప్ -ఏలో సింగరేణి సహా ఈసీఐఎల్, మిధానీ, ఎన్ఆర్ఎస్ఈ ఉన్నాయి. గ్రూప్-బీలో ఎన్ఎండీసీ, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ జట్టు ఉన్నాయి. ఈ నెల 16న ఈసీఐఎల్ మైదానంలో ఈసీఐఎల్ తో జరిగిన మ్యాచ్ లో సింగరేణి జట్టు 15 పరుగుల తేడాతో గెలుపొందగా, ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని విజయ్ ఆనంద్ గ్రౌండ్ లో మిధానీతో జరిగిన పోటీలో 16 పరుగులతో విజయ ఢంకా మోగించింది. దీంతో గ్రూప్-ఏ లో నాలుగు పాయింట్లతో అగ్ర స్థానం సాధించడంతో పాటు ఇంకో లీగ్ మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీ ఫైనాల్లోకి ప్రవేశించినది. సింగరేణి జట్టు విజయంలో కెప్టెన్ శశికాంత్, మిడిల్ ఆర్డర్ ఆటగాడు శశ్వంత్, బౌలర్లు జగదీష్, హరికిషన్, చిరంజీవిలు కీలక పాత్ర పోషించారు.



## మైనారిటీలకు రూ. లక్ష మంజూరు పట్ల హర్షం

**వైరా, జూలై 24(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ మైనారిటీలకు 2022- 23 సంవత్సరమునందు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీతో లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అతావుల్లా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా క్రితములో డ్రా సిస్టం ద్వారా లక్ష రూపాయలు రెండు లక్షలు కూడా వందశాతం సబ్సిడిఇవ్వనైనదని మైనారిటిడవలప్మెంట్ఆఫీసర్ వైమూది ఒకసందర్భములొతెలిపారని, ఇప్పుడు ఇస్తున్నటువంటి లక్ష రూపాయలు కూడా రాజకీయ నాయకుల ప్రమేయము లేకుండా డైరెక్ట్ గా లబ్ధిదారిని ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చర్ల, జులై 24( మనం న్యూస్) :** తెలంగాణ యూత్ ఐకాన్ తండ్రికి తగ్గ తనయుడు తారకరాముడుబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ తెలంగాణ రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని లక్ష్మీనారాయణ ఆదేశానుసారం చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో చర్ల పార్టీ కార్యాలయంలో (కేటీఆర్) జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పోలిన చందర్రావు, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు కాకి అనిల్, నేరబోయిన చంద్రశేఖర్, ఎంపీటీసీ మీడియం శోభారాణి, సర్పంచ్ కోరం నాగేంద్ర,ఉప సర్పంచ్ గోసుల మురళి,తెగడ ఉప సర్పంచ్ శ్యామల శివ, గోంపల్లి ఉప సర్పంచ్ రాట్నల శ్రీ రామూర్తి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, తడికల లాలయ్య, ఎస్ డి అజీజ్, బ్రహ్మానంద రెడ్డి, కోటి నరేష్, కావ్వాల రాము, తోటమల్ల రవి, కొంబత్తిని రాము, గోరింట్ల వెంకటేశ్వరవు, మేడబత్తిని గోవర్ధన్, తడికల బుల్లేబ్బాయి, రావుల కిషోర్,ముప్పిడి రమేష్, కొంగూరి సోమరాజు, తోటమల్ల సందీప్,మైపా ఈశ్వర్, మరియు పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,

# మణిపూర్ దోషులను కఠినం గా శిక్షించాలి



**ఆళ్లపల్లి, జులై 24 (మనం న్యూస్):** గత రెండు నెలలుగామణిపూర్ రాష్ట్రం లో రెండు వర్గాల మధ్యన జరిగిన వర్గ పోరు ప్రస్తుతం హింసకాండగా మారి ముగ్గురు మహిళలను వివస్త్రత ను చేసి, నగ్నం గా ఊరేగింపు చేసి, అత్యాచారం, హత్య చేసిన నిందుతులను ప్రభుత్వం కఠినం గా శిక్షించాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యకులు జోగా రాంబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మణిపూర్ రాష్ట్రం లో గత రెండు నెలల నుండి కుకీలు, మైతే యుల వర్గాల మధ్య అనేక ఘర్షణ లు అల్లర్లు హింస హత్యలు, అత్యాచారాప్రభుత్వాలు కనీసం స్పందించకుండా వివాదాన్ని సద్దు మనీగేలా చేయకుండా మౌనం గా ఉండటం సరియైన ది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారం చేసిహత్య చేసిన నిందుతులను కఠినం గా శిక్షించాలి, మణిపూర్ అల్లర్లకు హింస కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పట్టపగలే ముగ్గురు మహిళలను వివస్త్ర ను చేసి నగ్నం గా ఊరేగింపు సామూహిక అత్యాచారాలు చేసి ఆపై హత్య చేయడం అమానుషమైనదనీ, దేశం సిగ్గు పడేలా జరిగిన సంఘటన అని అన్నారు.ఈ దురాగాతాలను హింస ను వెంటనే నిలువరించి అత్యాచారం హత్య చేసిన దుర్మార్గులను కఠినం గా బహిరంగ శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# సింగరేణి కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మనంప్రతినిధి) :** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్/ మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు సోమవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు. ఈ సందర్భంగా జిఎం ఎం.షాలెం రాజు మాట్లాడుతూ, మన సంస్థ సి అండ్ ఎండి ఆదేశాల మేరకు సోమవారం '05' మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియా లో 516 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని, వారు కంపెనీలో బదిలీ వర్కర్ లాగ నియమకం పొంది కంపెనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, సీనియర్ పిఓలు సుధాకర్, మురళి, ఏరియా రక్షణాధికారి ఎం వెంకటేశ్వర్లు, జీకే ఓసి సీనియర్ పిఓ ఎం. శ్రావణ్ కుమార్, పివికె.5 ఇంక్లైన్ సీనియర్ పిఓ అజయ్ జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఇంద్రావతి, సింగరేణి కోఆర్డినేటర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే రావులపల్లికి నివాళి



**భద్రాచలం, జూలై 24( మనం న్యూస్) :** సిపిఐ సీనియర్ నాయకులు రావులపల్లి నాగభూషణం ఏడవ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ద్వారానే నాగభూషణంకు ఘనమైన నివాళులర్పించాలని అన్నారు. చివరి వరకు ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి నాగభూషణం అని అన్నారు.రాబోయే తరంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు మురాల డానియల్ ప్రదీప్. సిపిఐ నాయకులు కొంగూరి రాము,తాటి పసి. కుమారి. తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**బూర్గంపహాడ్ జులై 24 (మనంన్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోహెల్ పాషా ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న పార్టీ యువజన మండల అధ్యక్షులు గోనెల నాని పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోహెల్ పాషా,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సాదిక్ పాషా ఉమ్మడి ఖమ్మంజిల్లా నామయూత్ జిల్లా నాయకులు దుద్దుకురి రాజా మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం,మాజీ జెడ్పిటిసి భూపల్లీ నరసింహారావు,మాజీ ఎంపిటిసి మేకల నరసింహారావు, మండల యువజన నాయకులు తోకల సతీష్ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు మందా ప్రసాద్ సంపత్ బాసిపోయిన గంగరాజు కుమ్మరిపల్లి నాగరాజు మైనార్టీ నాయకులు యండి షహబాజ్ యండి సత్తార్ ఖయ్యూమ్ అమీర్ పాషా పాల్గొన్నారు.

# మైనార్టీలను గుర్తించింది సీఎం కేసీఆరే...

## -కరకగూడెం కో-ఆప్షన్ సభ్యులు షేక్ సోందుపాషా

## -మైనార్టీలకు రూ 1 లక్ష సాయం పట్ల సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...



**కరకగూడెం జులై 24(మనం న్యూస్):** మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ తమని గుర్తించింది సీఎం కేసీఆరేనని కరకగూడెం కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ షేక్ సోందుపాషా అన్నారు.ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీలకు రూ 1 లక్ష సాయం బ్యాంక్ లింకేజీ లేకుండా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల ఎంపీపీ రేగా కాళికాతో కలసి పాలాభిషేకం చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనార్టీల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మంది పేదలకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా ముస్లింలకు మైనార్టీ ఆర్థిక సహకార సంస్థ నుంచి, ఇతర మైనార్టీలకు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని బీసీలకు అందజేసిన మాదిరిగానే పనిముట్ల కొనుగోలు, ఆధునికీకరణ, ముడిసరుకు కొనుగోలుకు మాత్రమే ఆర్థిక సాయం అందజేస్తారని పేర్కొన్నారు.ఈ పథకానికి 21 నుంచి 55 ఏండ్ల లోపు వారు అర్హులని వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు.కుటుంబంలో ఒక్కరికి మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. అలాగే కులమతాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలాలనే దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని,విద్య, ఉపాధి తదితర రంగాల్లో ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మైనార్టీల్లోని పేదరికాన్ని, వెనకబాటును తొలగించేందుకు కృషి కొనసాగుతున్నదని తెలిపారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన కార్యాచరణ సత్ఫలితాలను అందిస్తున్నదని ఆనందం వ్యక్తంచేశారు. విభిన్న సంస్కృతులు, విభిన్న మత ఆచార, సంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ రాష్ట్రంలో గంగా జమున తహజీబ్‌ను కాపాడే ప్రక్రియ బీఆర్ఎస్ పాలనలో కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ లక్ష్యం అని పేర్కొన్నారు.అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక,ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు



**బూర్గంపహాడ్ జులై 24 ( మనంన్యూస్):** మండలంలోని సారపాక గ్రామం లో సోమవారం మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ వారపు సంత రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపరెడ్డి రమణారెడ్డి మండల బూర్గంపహాడ్ కార్యనిర్వాహణ అధ్యక్షులు జలగం జగదీష్ బూర్గంపహాడ్ మండల సొసైటీ చైర్మన్ బిక్క సాని శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు సారపాక పట్టణ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి పట్టన వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు, భూక్య కృష్ణ మండల నాయకులు సాయి బాబా చుక్కపల్లి బాలాజీ బాణోత్ శ్రీను కర్రి నాగేశ్వరరావు జలగం చంద్ర శేఖర్ దారా నరసింహారావు అధ్యక్షులు కౌలూరి వీరయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి పంగి సురేష్ మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూది పాక ఈశ్వర్ యూత్ నాయకురాలు బేబీ రాణి , పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## నూతనంగా ఏర్పడిన మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సండ్ర సూచన

**కల్లూరు, జూలై 24( మనం న్యూస్):** మండలంలోని పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల నూతన కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ అభినందన కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు ధర్నాసి బాలరాజు ను, ప్రధాన కార్యదర్శి కోట పుల్లయ్య ను శాలువ తో సన్మానించారు. కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఉబ్బన బాబురావు, కోశాధికారి వేము మోహన్ బాబు, గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, సహాయ కార్యదర్శులు బొల్లం శంకర్, ప్రచార కార్యదర్శులు జానపాటి రోజ్ వేణు, కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీడియా మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి ,వారి అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలిచిందని అన్నారు. రానున్న కాలంలో మీడియా మిత్రులందరికీ అభివృద్ధి కార్యక్రమాలతో బాసటగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని అప్పుడే ప్రజలకు సంక్షేమ



పథకాలపై అవగాహన ఉండి సకాలంలో లబ్ధి పొందే అవకాశాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల రైతుబంధు సమన్వయ కమిటీ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా రైతుబంధు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ, కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్ యజ్ఞ నారాయణపురం సర్పంచ్ రావి సూర్యనారాయణ, కప్పల బంధం సర్పంచ్ నందిగామ ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెదబోయిన నారాయణరావు, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

## – పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు

**ఏన్కూరు, జూలై 24(మనం న్యూస్):** ఏన్కూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ముకుడిగా సాగింది ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం. మండలంలో 25 సర్పంచులకు గానూ కేవలం ఇద్దరు సర్పంచులు, ఎంపీటీసీలకు నలుగురు మాత్రమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు తమ శాఖల వారిగా గతంలో జరిగిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి, రానున్న రోజుల్లో చేపట్టవలసిన పనులు వాటి ఆవశ్యకతను వివరించారు. పలు గ్రామాల్లో సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గుగులోతు లచ్చిరాం, భూక్య లక్ష్మా, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, చీరాల కృష్ణవేణి, బానోతు సరోజినీ, బానోతు ప్రమీల, స్వర్ణ శ్రీలత, తహసీల్దార్ ముజాహిద్, సూపరింటెంట్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

## – కేటీఆర్ జన్మదిన వేడుకల్లో ఫుల్ జోష్

**ఏన్కూరు, జూలై 24(మనం న్యూస్):** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మదన్ లాల్ క్యాంపు కార్యాలయంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ అధ్యక్షతన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం వందలాది బైక్ లతో కార్యకర్తలు ఫుల్ జోష్ తో ఏన్కూరు నుండి వైరా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని రకాల టెక్నాలజీలను, కంపెనీలను హైదరాబాద్ తీసుకురావడానికి, అదేవిధంగా తెలంగాణని అభివృద్ధి పథకంలో నడిపించడానికి, ఆటు తర్వాత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనకు దోహదం చేయడానికి మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేస్తూ, తెలంగాణ



రాష్ట్రాన్ని ప్రపంచానికి దేశానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారు. రాబోవు రోజుల్లో వారిని ఇంకా ఆశీర్వదించి, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు యండ్రాతి మోహన్ రావు, చిటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, అజ్మీరా రైలు, పిల్లలమర్రి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, శంకర్, శోభన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# దిండిగాల ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మనంప్రతినిధి) :** రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖా మాత్యులు, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ నేతృత్వంలో స్థానిక ఉర్దూ ఘర్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది యువకులు తలసేమియా బాధితుల సహాయార్థం రక్తదానం చేశారు. తదనంతరం బాణాసంచా పేల్చి , కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ సంధ్బంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, కెటిఆర్ తండ్రికి తగ్గ తనయుడని, వారి నిర్దేశకత్వంలో పార్టీ 70 లక్షల సభ్యత్వం తో ప్రాంతీయ పార్టీలలో అత్యధిక సభ్యత్వాన్ని నమోదుచేసిన పార్టీగా రికార్డ్ సృష్టించిొదని తెలిపారు. అలాగే ఐటీ రాజధానిగా హైదరాబాద్ కు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుక వచ్చారని, వారి నాయకత్వంలో స్థానిక సంస్థలు మునుపెన్నడూ లేని అభివృద్ధి ని సాధిస్తూ..అనేక వార్డులు, రివార్డులు దక్కించు కున్నాయని తెలిపారు. పారిశ్రామిక రంగం కోవిడ్ సవాళ్ళను తట్టుకొని దేశం గర్వించదగ్గ అభివృద్ధిని మన రాష్ట్రం సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు, వారి నాయకత్వంలో రాబోయే రోజుల్లో మళ్ళీ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ ఎస్ రంగనాథ్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ , పడిదల నవీన్, మునిగంటి శివ, నవీన్, రమేష్, సునిల్, మునీర్, శ్రీను, జయరామ్, పుర్నాచారి, ఎన్ హరీష్, శ్రీనివాస్, మహేందర్, పోషం పాలడుగు శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా కెప్టెన్ లక్ష్మి సేహగల్ వర్ధంతి

**వైరా, జూలై 24(మనం న్యూస్ ) :** కెప్టెన్ లక్ష్మి సేహగల్ జీవితం నేటి తరానికి ఆదర్శమని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నందు కెప్టెన్ లక్ష్మి సేహగల్ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి సేహగల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ సైన్యంలో మహిళా విభాగం కెప్టెన్ గా, చెన్నైలో భారతీయ సైన్యానికి కమాండర్ గా లక్ష్మి సేహగల్ పనిచేశారని, బాంగ్లాదేశ్ శరణార్థుల కోసం ప్రత్యేక శిబిరాలను, భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో గాయపడిన వారికి ప్రత్యేక వైద్య సేవలను అందించారని అన్నారు. 1981లో ఐద్వా స్థాపనలో లక్ష్మి సేహగల్ ప్రముఖ పాత్రను పోషించడం తోపాటు మొట్టమొదటి ఐద్వా జాతియ ఉపాధ్యక్షురాలుగా సేవలు అందించారని అన్నారు. జీవిత కాలం హిందూ ముస్లింల ఐక్యత కోసం నిలబడ్డా ధైర్యవంతురాలని కొనియాడారు. చివరికి 2012లో తన మరణానంతరం వైద్య పరిశోధనల కోసం తన శరీరాన్ని దానం చేసిన సేవా మూర్తి, బ్రతికినంత కాలం పోరాట మార్గంలో పయనించిన ఆదర్శమూర్తి కెప్టెన్ లక్ష్మి సేహగల్ ఆశయాలు సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళని, లక్ష్మి సేహగల్ స్ఫూర్తితో ప్రతి మహిళా ఒక సైనికురాలిగా ధైర్యంగా నేడు మణిపూర్ లో జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు భుక్యా విజయ, నక్కా పద్మజా, కొదుమూరి పద్మ, బోగి నాగమణి, గుండ్ల కళ్యాణి, కుదురుపాక నాగమణి, పొనుగుమాటి అఖిల, ఇమ్మడి శైలజ, సింగారపు జయమ్మ, మాయా సింగ్, వేము జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.





# రేగా సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

**ఆళ్లపల్లి జూలై 24 (మనం న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగ కాంతర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబా, మర్కోడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, టిఆర్ఎస్ నాయకులు గౌరబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు

**మధిర,జూలై 24(మనం న్యూస్):** మధిర మండలం మహదేవపురం గ్రామంలో ఎస్సీ(మాలలకు) వ్యవసాయ భూమిని పంచగ మిగిలిన రాయపట్నం రెవెన్యూ సర్వే నెంబర్ 227 లో గల ఐదు ఎకరాల మూడు కుంటల ప్రభ్బుత్వ భూమి ఉంది. ఇది కాసర పహణి లో ఎస్సీ (మాలల) సమిష్టి భూమిగా ఉన్నది .ఈ భూమిని కొంతమంది అగ్రకులం వారు ఆక్రమించుకొని వారు ప్లాట్లు చేసి అప్పట్లో బీసీలుగా ఉన్న జంగాలకు ఇవ్వాలని 2010నుండి ప్రయత్నం చేసే క్రమంలో అప్పట్లో కాసరా పహనిలో కొంత మంది జంగాల పేర్లు ఎక్కించారు. వారు బీసీ కావటం వలన వారి పేర్లు రెడ్ ఇంకుపెన్ తొ కొట్టివేసినారు. కొంతకాలానికి జంగాలకి ఆ భూమిని ప్లాట్లు చేసి పంచాలనే ఉద్దేశ్యం తో వారిని ఎస్సీ కులం గా మార్చినారు . ఇప్పుడు ఆభూమికి పాస్ బుక్ లు ఇప్పించి ప్లాట్లు చేసి జంగాలకు ఇవ్వాలని ప్రయత్నిస్తూనారు. ఇప్పటికైనా అధికారులు అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని. వాటినీ ఎస్సీ (మాల) కులం లో హర్హులైన నిరుపేదలకు ప్లాట్లు ఇవ్వాలని సోమవారం కలెక్టర గౌతమ్ కుమార్ ఆదూరి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిల్లి.కళ్యాణ్ పిల్లి.శ్రీను,పిల్లి.రాజు లతో కలిసి మహాదేవపురం గ్రామస్తులు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.



# మండల కేంద్రంలో ఎమ్మెల్యే పొదెం సుడిగాలి పర్యటన

## తాలిపేరు కుడి ఎడమ కాలువలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

## పంచాయతీ కార్మికుల సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు

**చర్ల, జూలై 24 (మనం న్యూస్) :** చర్ల మండలం పెద్దమిడిసీలేరు మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుండి వ్యవసాయ అవసరాల నిమిత్తం సాగు నీటిని కుడి ,ఎడమ కాలువలు ద్వారా విడుదల చేసిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య . అనంతరం మండల కేంద్రంలో పొదెం సుడిగాలి పర్యటన చేస్తూ మొదట కొడిపేగుంపు గ్రామం లో ప్రతి వీధి తిరిగి దళిత, గిరిజన కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే చర్ల మండలం చిన్న మెడిసిలేరు గ్రామస్తులు 2016-17 సంవత్సరానికి గాను బీడిఆకుల సేకరణ పనులు చేసినప్పటికీ వారికి ఇప్పటివరకు బోనస్ డబ్బులు రాకపోవడంపై గ్రామస్తులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించడం జరిగింది. వెంటనే స్పందించి గ్రామస్తులను తీసుకొని చర్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయానికి వెళ్లి వారి సమస్య పై చర్చించడం జరిగింది. జిల్లా ఫారెస్ట్ అధికారి దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.తరువాత పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి వారి కష్టానికి కనీస వేతనం చట్టం కింద 19 వేల రూపాయల వేతనం కార్మికులకు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్ల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జడ్పిటిసి ఇర్ప శాంత కుటుంబికులు అయినటువంటి ఇర్ప లక్ష్మణరావు ఇటీవల మరణించినారు.సోమవారం నాడు జరిగిన దశదినకర్మల కార్యక్రమంకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. చర్ల మండలం బిఎస్ రామయ్య నగర్ , గొల్లగూడెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలపై విచారించారు. కాంగ్రెస్ పార్టీ పై ఆకర్షితులై గొల్లగూడెం ,బీ ఎస్ రామయ్య నగర్ లో నివాసం వుంటున్న 80 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అలాగే చింతగుప్ప, బూరుగుపాడు గ్రామాల నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ పై ఆకర్షితులైన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్





పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేరడం జరిగినది కాంగ్రెస్ పార్టీలోకి వాడ వాడ ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరికలు చూస్తుంటే రాబోయే ఎన్నికలకు గట్టి బలం చేకూరుతుందని పార్టీనాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ . తెల్లం వెంకట్రావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, బండారు రామకృష్ణ ,ఎంపీపీ గీదా కోదండరామయ్య ,జవ్వాది రవి , భద్రం , ఎంపీటీసీ పద్మజ,పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, రాధా, బాల కృష్ణ పుల్లారావు ,ఇందల బుచ్చిబాబు ,విజయ్ నాయుడు, సుందరి సురేష్, గూటపాటి సతీష్ ,సాల్మన్, తాటి రామకృష్ణ అధిక సంఖ్య లో రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం అండగా ఉంటుంది

## చర్ల సర్పంచ్ కు సిఐటియు వినతి : పంచాయతీ కార్మికుల కడుపు కొట్టకండి

## సమ్మె డిమాండ్లు పరిష్కారానికై ప్రభుత్వానికి లేఖ రాయండి.

**చర్ల, జూలై 24 (మనం న్యూస్)** : పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇవ్వాలని పోటీ కార్మికులను పెట్టి పంచాయతీ కార్మికుల పొట్ట కొట్టొద్దని కోరుతూ పంచాయతీ కార్మికుల సమస్యలపై పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ గారికి లేఖ రాయమని విజ్ఞప్తి చేస్తూ 19 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు జేఏసీ ఆధ్వర్యంలో చర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునురావుకి పువ్వుల్లో పెట్టి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జేఏసీ నాయకులు కళ్యాణ్ మాట్లాడుతూ తమ సమస్యలు న్యాయమైనవని మాకు సర్పంచ్ మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సర్పంచ్ గ్రామీణ అభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ కమిషనర్ కి లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సర్పంచ్ కృష్ణార్జునురావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు న్యాయమైనవేనని వాటి పరిష్కారం కోసం నా వంతుగా ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. అదే సందర్భంలో ప్రభుత్వంతో త్వరగా తమ జేఏసీ నాయకులు చర్చలు జరిపి సమ్మె విరమించేలాగా చూడాలని ప్రజలకు సాధ్యమైనంత తొందరగా పారిసిద్ధి సేవలను అందుబాటులోకి తేవాలని సర్పంచ్ కృష్ణార్జునురావు కార్మికులకు కార్మిక సంఘ నాయకులకు సూచించారు. దీనిపై నాయకులు స్పందిస్తూ ప్రభుత్వం చర్చలు జరిపితే సానుకూలంగా చర్చలో పాల్గొనేందుకు రాష్ట్ర జేఏసీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అదే సందర్భంలో వరదలు వచ్చి ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించే పరిస్థితి వస్తే తాము కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని అప్పటి వరకు సమ్మెను విరమించేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చర్ల మండలం



నాయకులు మచ్చా రామారావు పి బాలాజీ సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ నాయకులు కళ్యాణ్ ప్రేమ్ కుమార్ కృపాల్ తదితరులు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం అండగా ఉంటుంది**

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి సూచించింది సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ ఆధ్వర్యంలో సిపిఎం మండల నాయకత్వం మొత్తం సమ్మె శిబిరం వద్దకు హాజరై సంఘీభావాన్ని మద్దతును తెలియజేశారు. మద్దతు తెలియజేసిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల నాయకులు మచ్చా రామారావు బందెల చంటి పామర్ బాలాజీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వ్యాసా నరేష్ సిఐ టి యు నాయకులు సత్రం పల్లి సాంబశివరావు తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# తలసీమియా సికెల్ సెల్ అనీమియా వార్డు భవన నిర్మాణంను పూర్తికి సత్వర చర్యలు: జిల్లా కలెక్టర్

**భద్రాచలం, జూలై 24( మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తలసీమియా,సికెల్ సెల్ అనీమియా పుట్టుకతో వచ్చు రక్త హీనత వ్యాధి ఎక్కువగా ఉన్నాదని, వాటిని నివారణ,చికిత్స కొరకు 20 పడకలతో వార్డు,ప్రయోగశాల



పరికరాలు సమకూర్చి గిరిజన సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిపాదనలు గవర్నర్ తమిళశై సౌందర్యరాజన్ కి పంపించారు.వారు సానుకూలంగా స్పందించి మార్చి 30 నాడు రూ:: 20 లక్షలు మంజూరు చేయగా, భవనం అసంపూర్తిగా నిర్మానించడమైనది. భవనం పూర్తి స్థాయిలో నిర్మానించుటకు గవర్నర్ మే నెలలో రూ:: 26 లక్షలు మంజూరు చేసినారు. ఈ భవనం వెంటనే నిర్మానించవలెనని,తగు చర్యలు తీసుకొనవలెనని, నేడు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కలిసినారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా వెంటనే స్పందించి, ఈ భవనం పూర్తి స్థాయిలో నిర్మించుటకు, తగు చర్యలు వెంటనే చేపట్టగలమని తెలుపగా, వారికీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బృందం ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యకమంలో అదనపు జిల్లా కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు,వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వేముల కామేశ్వర రావు,టి. సిద్దులు,డాక్టర్. భాను ప్రసాద్, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు

# జి పి భవనాల నిర్మాణానికి భూ కేటాయింపులు చేయండి : కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (మనంప్రతినిధి)** : గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి భూ కేటాయింపులు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తహసిల్దారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి గ్రామ పంచాయతీ భవనాల



నిర్మాణాలకు భూమి కేటాయింపులపై రెవిన్యూ , పంచాయతీరాజ్ , గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 287 గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మాణానికి పంచాయతీరాజ్ , రెవిన్యూ అధికారులు పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు . నిర్మాణదశలో ఉన్న భవనాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . భూమి కేటాయించిన తదుపరి కూడా నిర్మాణాలు చేపట్టకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆగష్టు 15 వరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు . పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి కేటాయింపులు , నిర్మాణంలో ఉన్నవాటి ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు . భూ కేటాయింపులు తదుపరి తక్షణమే మార్కింగ్ పనులు మొదలు పెట్టాలని చెప్పారు . మంగళవారం భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు . స్థలం కేటాయింపులో కొన్ని మండలాల్లో అందుబాటులో లేదని చెప్తున్నారని , ఆయా మండలాల తహసిల్దార్ , యంపిడిఓ , యంపిఓ , కార్యదర్శి స్థలం అందుబాటులో లేనట్లు ధృవీకరణ నివేదికలు అందచేయాలని ఆదేశించారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు , మధుసూదన్ రాజు , జడ్పి సిఈఓ విద్యాలత , డిపిఓ రమాకాంత్ , పంచాయతీరాజ్ , గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీర్లు , తహసిల్దార్లు , యంపిడిఓలు , యంపిఓలు పాల్గొన్నారు

## ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించండి

ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి ఎన్నికల పోర్టల్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . ఫారం 6,7,8 అప్లోడ్ ప్రక్రియపై సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన ఓటరు నమోదు, మరణించిన ఓటరు ఓటరు జాబితా నుండి తొలగింపు, ఓటరు చిరునామా మార్పులు, చేర్పులుకు వచ్చిన ఫారం 6,7,8 లను అప్లోడ్ చేసేందుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పెండింగ్ ఉంటే అందుకు భాద్యులు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు. కారణాలు తనకు చెప్పొద్దని ఈ నెల 27 వ తేదీతో ఎన్నికల సైట్ మూసేయడం జరగుతుందని జాప్యం చేయక తక్షణమే పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యవేక్షణ చేయాలని ఎన్నికల విభాగం తహసిల్దార్ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూదన్ రాజు , కొత్తగూడెం , భద్రాచలం ఆర్డీఓలు స్వర్ణలత , రత్న కళ్యాణి అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు .

# వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

**ఏన్కూరు, జూలై 24(మనం న్యూస్):** మండల పరిధిలోని రామా తండా గ్రామానికి చెందిన బానోతు వెంకటేష్(28) అనే వ్యక్తి ఈనెల 19వ తేదీన కూలి పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు ఏన్కూరు ఎస్ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమ్మె విరమించేది లేదు...

**మణుగూరు జూలై 24 (మనం న్యూస్) :** జాతీయ విపత్తుల చట్టం ఉపయోగించిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విరమించేది లేదని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ ఏ జే హెచ్చరించారు సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ మధుసూదన్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ యూసఫ్ కన్వీనర్ జాడి సురేష్ నాయకులు వెంకన్న ల ఆధ్వర్యంలో సమ్మె శిబిరాన్ని సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు జేజేలు పలికారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా మోడి వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 27వ తేదీన కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఆగస్టు మొదటి వారంలో చలో అసెంబ్లీ ముట్టడిస్తామన్నారు. కార్మికులను అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేస్తూ సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పంన్నుతున్నదన్నారు కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు కార్మిక సమ్మె విచ్ఛిన్నం చేస్తే సహించేది లేదన్నారు కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు కార్మిక సంఘాల నాయకులు ఉప్పతల నరసింహారావు, మిడిదొడ్ల నాగేశ్వరరావు గౌస్, వెంపటి రంగా ,దొడ్డి శంకరయ్య, గాజుల వెంకటయ్య, రాములు ,సదానందం ,రమేష్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి : జేఏసీ నాయకుల డిమాండ్

**ఇల్లందు జూలై 24 (మనం న్యూస్):** ఇల్లందు గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఇల్లెందు ఎండిఓ కార్యాలయం ముందు గత కొంతకాలంగా సమ్మె చేస్తున్న కార్మికులు వర్షంలో సైతం కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి ఎస్.కె యాకుబ్ షా వలి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించి,సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ సమ్మె శిబిరానికి హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. అధికారుల బెదిరింపులను మానుకునే విధంగా చూడాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య కి జేఏసీ ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించారు. మండల జేఏసీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న,రామ్మెట్టి నరసింహారావు,జేఏసీ నాయకులు జి.లక్ష్మణ్, రామల్ల మోహన్ రావు,విజయ్,కిరణ్, శ్రీను,అరుణ,కమల సుమలత,ఆర్కే కిషోర్,రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## చర్చి పాస్టర్లతో భారీ ర్యాలీ

### మణిపూర్ ఘటనలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

**చర్ల జూలై 24 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో చర్చి పాస్టర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు.రెండు జాతుల మధ్య చెలరేగిన హింసతో ఈశాన్య రాష్ట్రం అట్టుడికి పోతోంది. ఇప్పటికే వందమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. వేలాది ఇళ్లు, ఆస్తులు, వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో ఆ రాష్ట్రంలో పరిస్థితులను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైన స్థానిక ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. భారతదేశంలోని మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవుల పట్ల జరుగుతున్న దాడులు మరియు మహిళలను నగ్నంగా నడిరోడ్డుపై నడిపించుకుంటూ వారిని అత్యాచారం చేసి అనేకమంది పై దాడులు చేస్తూ అనేకమందిని చంపిన మతోన్మాదులను శిక్షించాలని, భారత దేశంలో ఏ స్త్రీకి ఇంతటి ఘోరమైన అవమానం జరగకూడదని. ఈ ఘటన ప్రతి భారత స్త్రీకి అవమానమని. భారత రాజ్యాంగాన్ని కాపాడాలి, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని ర్యాలి నిర్వహించారు. న్యూ డెమోక్రసీ నాయకులు ముసలి సతీష్ మాట్లాడుతూ గిరిజనులకు మధ్య ఏర్పడ్డ టువంటి సమస్యలు అక్కడ ఉన్నటువంటి పాలకులు బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారని విమర్శించారు. రాజ్యాంగ పౌర హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలే మత విధ్వంసాలను సృష్టించి ప్రజల మధ్య వైరుధ్యాలను తీసుకురావడం మంచిది కాదని తక్షణమే శాంతి భద్రతను నిలుపుల్పి ప్రభుత్వం మైతి కోకిల తో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని నాయకులు ముసలి సతీష్ కోరారు.కార్యక్రమంలో పాస్టర్లు వై .లాజర్ గారు, పి .ఆశీర్వాదం , యం.సమూయేలు , కే . ఆనంద రాజు గారు, ఎస్ . సంతోష్ కుమార్ గారు, ప్రేమ సాగర్ , సిహె.సమూయేలు మరియు అనేకమంది క్రైస్తవులు పాల్గొనడం జరిగింది.



# సంక్షోభంలో తెలంగాణ విద్యారంగం

### పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, కంపాటి పృథ్వి

**ఇల్లందు జూలై 24 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభం లో కూరుకుపోయిందని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్,పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ప్రభుత్వాన్ని విమర్శించారు . పట్టణ ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం పిడిఎస్యు కే సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, భద్రాద్రి కొత్తగూడెం పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాల కారణంగా విద్యారంగం ప్రైవేట్ కార్పొరేట్ గుత్తాధిపత్య శక్తుల చేతుల్లోకి పోయిందని దీనితో పేదవాళ్లకు విద్యా అంధకుండా పోతుందని ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి మనవడు మాట్లాడిన సంఘటన అందరికీ తెలిసిందేనని వారు విమర్శించారు. విద్యా వ్యవస్థ పై సీఎం కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. పుట్టినరోజు వేడుకలకు, పక్క రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి, సభలు సమావేశాల పేర్లతో వేల కోట్ల రూపాయల దుర్వినియోగం. విద్యార్థిని విద్యార్థుల కోసం నిధులు మంజూరు చేయాలంటే నిధుల కొరత అని నిందించారు. విద్యాసంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేవని పాఠ్యాంశాలు బోధించేందుకు అధ్యాపకులు లేరని పాఠశాలలు అరాకుర వసతులతోనే కొనసాగుతూ అధిక వర్షాలతో వానొస్తే వలవల గాలుస్తే గలగల అన్న చందంగా శిథిలావస్థలో ఉన్న భవనాలు ఉన్నాయని విద్యార్థినిలకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. తెలంగాణ వస్తే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత ఫీజులు మధ్యాహ్నం భోజనాన్ని అమలు చేస్తామని నేటికీ అమలు చేయకుండా హామీలను దాటవేస్తున్నారని నిందించారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ లను విడుదల చేయకుండా జాప్యం చేస్తూ 5100 కోట్లను విడుదల చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో సంక్షోభంలో ఉంటే కేసీఆర్ కనీసం స్పందించకుండా సమస్యలు మరింత జఠిలమైన మాట్లాడే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థి లోకం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాలని ఆయన విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పి డి యస్ యూ జిల్లా సహాయ కార్యదర్శులు యనగంటి వంశవర్ధన్, రంగవల్లి, ఉపాధ్యక్షులు ఎ.పార్థసారదధి,సాయి, తరుణ్, గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# గుమ్మడి నరసయ్యపై తప్పుడు ఆరోపణలు

### ఖండించిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

**ఇల్లందు, జూలై 24 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలో నీ ఎల్లన్న విజ్ఞాన కేంద్రం నుండి సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు తెలిపిన వివరాల ప్రకారంసిపిఐ(ఎంఎల్)ప్రజాపంథా సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నరసయ్య పై ఆదివాసీ సంఘాల నాయకులు (ఏవిఎస్ పి, ఎఎస్ పి) తప్పుడు ఆరోపణలను సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండిస్తున్నది. అలాగే ప్రజలు, ప్రజాస్వామికవాదులు కూడా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నది. ఆదివాసి చట్టాలను, హక్కులను కాలరాసే విధంగా మాట్లాడిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యపై కేసు నమోదు చేయాలని ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర దుమ్మగూడెం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం ఒక తొందరపాటు చర్య. రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలిచ్చే విషయంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్నది. గిరిజనేతర పేదలు, గుత్తి కోయలకు కేసీఆర్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వటం లేదని ప్రకటించింది. ఒక్క ఆదివాసీలకే ఇస్తానని ప్రకటించింది. మూడు తరాల నుండి పోడు సాగు చేసుకుంటుంటే హక్కులు కల్పించాలని చట్టం చెప్పింది. వలస ఆదివాసి గుత్తి కోయిల కూడా ఇది వర్తిస్తుంది. ఆచరణలో భద్రాద్రి జిల్లాలోనే ఆదివాసి గ్రామాలకు గ్రామాలే పట్టాలు ఇవ్వలేని ఉదంతాలు ఉన్నాయి ఇది అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానం, ఫలితంగా రాష్ట్రంలోనూ జిల్లాలోనూ గుత్తి కోయలు, గిరిజనేతర పేదలు ప్రధానంగా దళితులు బీసీల్లోని గౌడ, యాదవులు , మైనార్టీ లోని ముస్లింలు ప్రధానంగా ఆందోళన చెందుతున్నారు. ఇది సహజం వీరు ఎన్నో సంవత్సరాలుగా నివసించే ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారే వీరందరూ దోపిడీదారులు కారు దోపిడీదారులను వేరుగా చూడాలి. ఆ విధంగా అటవీ హక్కుల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయనందున దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు రానందున తలెత్తిన ఆందోళనలను ఆదివాసి సంఘాల నాయకులు ప్రభుత్వ తప్పులను , ఆదివాసీలకు పట్టలివ్వకుండా చేసిన అన్యాయాలని ఖండించకుండా గిరిజనేతర దోపిడిదారులకు గుమ్మడి నరసయ్య ఓట్ల కోసం వత్తాసు పలికాడని అనవసరమైన విషయాలు రాస్తూ అక్కస్సును వెళ్లగట్టడం సరికాదు. ఆదివాసి చట్టాలు, రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులు అమలు చేయవద్దని కానీ కాల రాసింది కానీ నరసయ్య ఎప్పుడు చేయలేదు. తను పోరాడుతున్నది ఆదివాసీ ఇతర పేదల కోసమేనని అర్థం చేసుకుంటారని గిరిజనేతరులు అందరు దోపిడీదారులు కారని దేశంలో ఆదివాసీలు 140 కోట్ల మంది జనాభాలో ఒకరు వీరి సమస్యను పరిష్కారం కావాలంటే దోపిడీకి గురవుతున్న దేశంలోని, రాష్ట్రంలోని, జిల్లాలోని ఇతర పేదలందరితో కలిసి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తించాలని కోరారు...

## మణిపూర్ ఘటనలో నిందితులను శిక్షించాలి

**ఇల్లందు జూలై 24 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామములో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో మణిపూర్ లొ గిరిజనమహిళలను వివస్త్రతచెసి నడిబజారులలొ సభ్యసమాజం తలదించుకొనే విధంగా ఊరేగించి హత్యాచారం చేసి హత్యచేసిన దుండగులు కఠినంగా శిక్షించాలని. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని. నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాణిక్యారం సెంటర్ లొ నిర్వహించిన కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు మండల నాయకురాలు కల్తీ కొటమ్మ పాల్గొని మాట్లాడుతు గతరెండునెలలనుండి మణిపూర్ రాష్ట్రంలో ఎన్నో ఆకృత్యాలు జరుగుతున్నాయన్నారు. కెంద్ర రాష్ట్ర ప్రభుత్వం పొలీసు యంత్రాంగం జాతీయ మహిళ కమిషన్ మౌనపాత్రం పొసించడం చాలదుర్మార్గంమైన చర్యా అని. ఇలాంటి దుర్మార్గమైన చర్యను యవాతు దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించాలని. పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్తీ కొటమ్మ. సనప కొటమ్మ. పడిగ రామాలక్ష్మీ. పర్శికరాణి. కల్తీ నర్సమ్మ. కిన్నేర కాంత. కల్తీ రవళి పాల్గొన్నారు.



## నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పి వెంకటేష్



**బూర్గంపహాడ్ జులై 24 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో నూతనంగా ఒక కోటి డెబ్బై లక్షలతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్,ఈ నెల 27వ తేదీన ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్న బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్నీ పరిశీలించిన పాల్వంచ డిఎస్పి వెంకటేష్.ఈ సందర్భంగా వారి సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు.డిఎస్పి వెంకటేష్ తో పాటు పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్,అశ్వరావు పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాకృష్ణ స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్,అదనపు ఎస్ఐ నాగ బుషణం వారి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ షాక్ కి గురై రైతు



**ఇల్లందు, జూలై 24 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లిన కల్తీసూరయ్య అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై ప్రాణాలు కోల్పోయాడనే విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన వ్యవసాయ క్షేత్రాన్ని చేరుకొని రైతు మృతదేహాన్ని సందర్శించినఇల్లందునియోజకవర్గశాసనసభ్యురాలు బానోతు హరిప్రియ నాయక్ .. విచారం వ్యక్తం చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడం జరిగింది.. అంతేకాకుండా మృతుడు కల్తీ సూరయ్య కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేయడం తెలియజేశారు.....ఈ.కార్యక్రమంలో ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి ఎంపీపీ చీమల నాగరత్నమ్మ మండల కోఆప్షన్ ఘాజి బిఆర్ఎస్ నాయకులు జానీ సుగునయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## కామేపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి విస్తృత పర్యటన



**ఇల్లందు జూలై 24 (మనం న్యూస్) :** కా మే ప ల్లి మ ం డ ల ం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తనదైన శైలిలో పార్టీ ప్రచారాన్ని ఇ 1. మంగలి తండా2. నెమలిపురి3. భోజ్య నాయక్ తండా4. నెమలి తండా5. గోవింద్రాలగ్రామాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు.గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రైతులు ఇబ్బందులను పరిశీలిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త బానోత్ కిషన్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డి సి సి సెక్రెటరీ, పి సంతు, బుచ్చ, దాస్య, బాలాజీ, శివాజీ, టీ నరేష్, టి గోపి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంధకారంలో చర్ల ఆర్టీసీ బస్టాండ్



**చర్ల జులై 24 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ఆర్టీసీ బస్టాండ్ అంధకారంలో ఉండి పోయింది. ఆర్టీసీ బస్‌స్టాండు లో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతోనో లేక ఏ ఇతర సమస్యతోనో విధ్యుత్ అంతరాయం ఏర్పడింది.గత వారం రోజుల నుండి విధ్యుత్ లైట్లు వెలగకపోవడంతో బస్టాండ్లో గల షాపుల నిర్వాహకులు, ప్రయాణికులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొట్టున్నారు . అంధకారంలో బస్టాండ్ ఉండంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఆర్టీసీ సిబ్బందికి పలుమార్లు షాప్ నిర్వాహకులు తెలియజేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని తెలియజేశారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు...

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

### క్యాంపు కార్యాలయం ఆవరణలో మొక్కను నాటి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్





**ఇల్లందు, జూలై 24 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..మొదటగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మంత్రి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో పార్టీ శ్రేణులతో కలిసి మొక్కను నాటారు.అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను ఆప్యాయంగా పలకరించి వారి కి మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కేక్ కట్ చేసి మంత్రి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ....మంత్రి కేటీఆర్ 6 రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో ఎన్నో పదోన్నతులు పొందుతూ సమాజానికి సేవలు చేయాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు. సంక్షేమంతో వెలకట్టలేని ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్న యువ నాయకులు తారక రామారావు అని ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు. విదేశాలకు ధీటుగా ఎన్నో ఐటి పరిశ్రమలను తెలంగాణ రాష్ట్రానికి నెలకొల్పడానికి విశేషంగా కృషి చేయడమే కాకుండా విదేశాలలో సైతం ఎన్నో దిగ్గజ ఐటీ పరిశ్రమల సమావేశాలతో హాజరవుతూ ఎప్పటికప్పుడు ఐటీ పరిశ్రమల స్థాపన లక్ష్యంగా దూసుకుపోతూ నేడు తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో ప్రపంచంలో విదేశాలతో పోటీపడే విధంగా విశేషంగా కృషి చేసిన ఘనత మంత్రి కేటీఆర్ ని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు... ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు,ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి ఇల్లందు మండలం ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి ఇల్లందు పట్టణం ప్రధాన కార్యదర్శి పర్చూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం, వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ అజాం,తోట లలిత శారద, జెకె శీను, కడగంచి పద్మ, చీమల సుజాత, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్, వంగుడోత్ తార ఎంపీటీసీ పూనం లింగమ్మ, సర్పంచ్ వల్లాల మంగమ్మ ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్ ప్రధాన కార్యదర్శిబి ఖమ్మంపాటి రేణుక, గార్ల మండల అధ్యక్షుడు, లక్ష్మణ్ నాయక్, గార్ల ఎంపిపి మూడుశివాజీ, ఇల్లందు ఉపాధ్యక్షుడు పీవీ కృష్ణారావు, అబ్దుల్ నవి ఎస్కే పాషా ఎస్కే యాకూబ్ ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జ్, గిన్నారపు రాజేష్ ఇల్లందు ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ సాతల హరికృష్ణ ఇంద్రనగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్ ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి మహిళా కమిటీ గంద్రతి చంద్రావతి బొబ్బి భాగ్యలక్ష్మి మదర్ బి, భవాని టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యాము బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు గిన్నారపు రవి ,ఎర్ర ఈశ్వర్ రాచపల్లి శీను,యువజన నాయకులుమెరుగు కార్తీక్ నెమలి నిఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కల్లూరు జూలై 24 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల నడుమ కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకును కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణని ఐటీ రంగంలో వినూత్నంగా ముందుకు తీసుకెళుతూ తనదైన శైలిలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని దాంతో అనేక మందికి జీవనోపాధి కల్పించడమే కాకుండా గతంలో జరిగిన అభివృద్ధికి రెండింతలు అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. విదేశాల్లో ఉద్యోగాన్ని సైతం వదులుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నతమైన విద్యను అభ్యసించి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యావేత్తని అటువంటి మహానాయకుడు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా రైతుబంధు సమన్వయ కమిటీ సభ్యులు చందర్రావు, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకప్పు ప్రసాద్, బి ఆర్ యస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, మండల జడ్పి కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి : ఎంపిపి



**తల్లాడ జూలై 24, (మనం న్యూస్):** రానున్న రోజుల్లో వర్షాల ప్రభావంతో గ్రామాలలో పారిశుధ్య సమస్యలు తలెత్తుతాయని తద్వారా దోమలు పెరిగి విష జ్వరాలు వ్యాపించే ప్రభావం ఉందని కావున ప్రతి ఒక్కరు ముఖ్యంగా వైద్య సిబ్బందిలి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సూచింరు సోమవారం స్థానిక రైతు వేదికలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన సమావేశమయ్యారు ముందుగా ఈ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని డాక్టర్ రత్న మనోహర్‌లి ను అడిగి తెలుసుకున్నారు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు అవగాహన సదస్సులులి నిర్వహించాలని ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధలి చూపించే విధంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, డాక్టర్ రత్న మనోహర్, అడ్మినిస్ట్రేటర్ భాస్కర్ రావు,హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య,ఆయా కస్టర్ల వైద్యాధికారులు,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలులి పాల్గొన్నారు...

